జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 6 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6

## దీపావళి బాణసంచా షాపులకు అనుమతులు తప్పనిసరి

ఈనెల 12వరకు అనుమతులకు దరఖాస్తులు స్వీకరణ

పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



2లో...

## ఆదాయం సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలి



మహిళా సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించాలి

కరీంనగరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**కరీంనగర్, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలోని జిల్లా మహిళా సమాఖ్య ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు అందిస్తున్న స్వశక్తి రుణాలు, రుణాల రికవరీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు, మహి ళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదల గు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మహిళా

మిగతా 2 లో...

## అక్రమ ఇసుక రవాణాలో 52మంది పై కేసు నమోదు

అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలింపు

జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**

మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 52 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.. సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 26న అక్రమంగా నాలుగు టిప్పర్లు ఇసుక రవాణా చేయగా శనివారం కాంట్రాక్టర్ మాధవరావును పట్టుకొనగా ఇసుక డంపు చేస్తున్న వివరాలు ఇసుకను తరలించడానికి సహకరిస్తున్న వారి సమాచారం తెల్పగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామస్తులైన 52 మంది ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులను పట్టుకొని విచారించగా తాము మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకొనుటకు శంభునిపల్లి గ్రామంలోని పరిమళ కాలనీ వద్ద ఇసుక డంపు చేసి పెట్టమని అంగీకరించగా 52 మందిలో కొందరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఈ కేసులో కొంతమంది పరారీలో ఉన్నారని సిఐ వరగంటి రవి తెలిపారు..



## ఘనంగా మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలు



**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ హాజరై మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్రస్థాయి వేడుకగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో వేడుకను ఘనంగా నిర్వహించామన్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాకతీయ జూనియర్ కళాశాలలో బతకమ్మ సంబరాలు




**జమ్మికుంట, అక్టోబర్5, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థినిలు, అధ్యాపకులు పూలతో అందంగా బతుకమ్మ పేర్చి ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు...ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని, తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నారు.. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు...ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి..ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేత



**కోరుట్ల, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

కోరుట్ల మున్సిపల్ పరిధిలోని సాయిరాం పురా కాలనీలో అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కూలిచివేశారు. తెలంగాణ బీ.పాస్ ద్వారా అనుమతి పొందిన భావన యాజమాన్యలు అనుమతి తీసుకున్న ప్లాన్ ప్రకారం నిర్మించావలసిందిగా మున్సిపల్ అధికారులు కోరారు. అలాగే అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతే 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తిసుకోబడుతాయి. ఇంటి నిర్మాణంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల పాటించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు



# ఆదాయం సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, ఎన్పిఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడంపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య, వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆదిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్, టాయిలెట్స్ మరమ్మత్తులు, నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాణసంచా షాపులకు అనుమతులు తప్పనిసరి

**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

దీపావళి బాణసంచా షాపులకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ఈనెల 12వరకు తాత్కాలిక లైసెన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, వారి పదవ తరగతి మెమో, రూ.600 చలాన్ ను జతచేసి ఐదు సెట్స్ ల జిరాక్స్ కాపీలను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి బాణసంచా విక్రయాలకు పాల్పడితే అట్టి వ్యాపారులపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం



**సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తాం...**

**గింజ కట్టింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు**

**పెద్దపల్లి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

రైతుల ఆదరణతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎంత కష్టమైనా రైతుల కోసం రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. ఏ ఒక్క రైతు కూడా ఆదర్య పడవద్దని కోరారు. రుణ మాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వానాకాలం సీజన్లో సన్న వడ్లను పండించిన రైతులకు 500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్న ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నా రు. రైతులు పండించిన ధాన్యాన్ని కి కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి కట్టింగ్ లేకుండా అమ్మించే బాధ్యత నాదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు నాయకులు మిల్లర్ల తో కుమ్మక్కై రైతులను దోచుకున్నారన్నారు. మీ విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నంత వరకు రైతులు పండించిన వడ్లను కటింగ్ కాకుండా చూస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అంతరం కృషి చేస్తానన్నారు . అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 52 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహన చారి, డిప్యూటీ తహసిల్దార్ శంకర్ గౌడ్, ఎంపీఓ గోవర్ధన్, ఆర్ఎస్ఐలు రాజేందర్, అజీమ్, నాయకులు గోపగోని సారయ్య గౌడ్, లంక సదయ్య, గాజనవేన సదయ్య, తులా మనోహర్ రావులు పాల్గొన్నారు.

# బిజెపి కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ నియామకం

## కన్వీనర్ గా నిరంజన్ రావు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**



భారతీయజనతా పార్టీకరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ ఏర్పాటయింది. కన్వీనర్ గా బొండుగులపటి నిరంజన్ రావు, జెయింట్ కన్వీనర్ లుగా ఏరబాటి శశికాంత్, జనుమంచి విజయ్ కుమార్ శర్మలు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన విడుదల చేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యు లు, కేంద్ర హోమ్ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేతులమీదుగా వారు నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. బిజెపి ధార్మిక సెల్ కు నూతనంగా నియమితులైన బాధ్యులు మాట్లాడుతూ బిజెపిధార్మిక సెల్ ను జిల్లావ్యాప్తంగా బలోపేతంచేయడానికి తగిన కృషి చేస్తామన్నారు. ధార్మిక, ధర్మ రక్షణ కోసం ఏర్పాటైన ఇట్టి సెల్ ఆధ్వర్యంలో తగిన క కార్యక్రమాలు చేపట్టి ముందు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి ధార్మిక సెల్ బాధ్యులుగా తమ నియామకానికి సహకరించిన బిజెపి శ్రేణులు అందరికీ, ముఖ్యం గా కేంద్ర మంత్రివర్యులు బండి సంజ య్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,ఉపాధ్యక్షులు కళ్లెం వాసు దేవ రెడ్డి పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**





స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి మాజీపార్లమెంటుసభ్యులుగడ్డంవెంకటస్వామి (కాకా) గారి 95వ జయంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణకేంద్రంలో శనివారం కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారని చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని సైతం ఎదిరించి తెలంగాణ కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. అందుకే ఆయన రాజకీయ వారసులుగా అటు వివేక్ వెంకటస్వామి, వినోద్ లను ఎమ్మెల్యేలుగా, మరోవైపు మనుమడు వంశీకృష్ణగారిని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామి కి నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అభివర్ణించారు. బడుగు వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం కాక గారి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మిరాజమల్లు,వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కాక వెంకటస్వామి అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు

# ఖనిలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

## వైభవంగా చండీ హోమం




**గోదావరిఖని, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దేవి శరన్నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ ప్రాంతంలో వివిధ ఏరియాలలో ఏర్పాటు చేసిన మండపాలలో అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనమిచ్చారు.ఈ మండపాలలో శనివారం ఆయా మండపాల కమిటీల ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు,హోమాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు .స్థానిక తిలక్ నగర్ వాటర్ ట్యాంక్ వద్దగల గణపతి,దుర్గ ఉత్సవ కమిటీ మండపంలో కమిటీ గౌరవ అధ్యక్షులు దామోదర శర్మ నేతృత్వంలో అర్చకులు సీతారామ శాస్త్రి, భార్గవ్,రాకేష్ వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా చండీ హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి శ్రీనివాస్,కమిటీ ప్రతినిధులు అంబాల సమ్మయ్య,గడవేన సదానందం,రామగిరి లింగయ్య,నారాయణ,మంథని లక్ష్మణ్,మొండయ్య,కొమురయ్య,శంకర్ రావు,అంజయ్య, సునీత,సంధ్య,సుజాత,వరలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**వీణవంక, అక్టోబర్ 5, ప్రజా జోతి**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు అని తంగేడు గునుగు బంతి రంగురంగుల తీరక్క పువ్వులతో బతుకమ్మను అందంగా తయారుచేసి తొమ్మిది రోజులు ఆడపడుచులు అందరూ పిల్లాపాపలతో ఎంతో ఆనందంగా జరుపుకుంటారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిలో లభించే పువ్వులతో బతుకమ్మను పేర్చి పూజించే పండుగ ఇది ప్రకృతికి బతుకమ్మ పండుగకి ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపారు.సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ.బతుకమ్మ సంబరాలలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ సత్తుపిండి పల్లి పొడి నువ్వుల పొడి మొదలగు మిఠాయిలు పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి,లైబ్రేరియన్,ఎన్ రామ్మోహన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్ కత్తెరసాల,కే శోభన్ బాబు,ఏ జయపాల్ రెడ్డి,కల్పన,పి సుమలత కరుణ స్వప్న శైలజ అధ్యాపకేతర సిబ్బంది జమీల్ రాజశేఖర్ పాల్గొన్నారు.



# అరుణోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**కోరుట్ల, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాల కోరుట్ల యందు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీ భవాని ఆధ్వర్యంలో ఉపన్యాసకులు మరియు విద్యార్థినిలు నృత్యాలతో అలరించి బతుకమ్మ సంబరాలను అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, డైరెక్టర్ కొత్త రాజు, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ , లావణ్య, భాగ్యలక్ష్మి, పవిత్ర, మరియు ఉపన్యాసక బృందం పాల్గొన్నారు.




# జువ్వాడి భవన్ లో ఘనంగా కాకా జయంతి వేడుకలు



**కోరుట్ల, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

తెలంగాణ పోరాటయోధుడు మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు కాక వెంకట స్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటస్వామి ఫోటోకు పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు, చిట్యాల లక్ష్మీనారాయణ, కటకం దివాకర్, దశరథం మేకల నరసయ్య, ఎండి రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు



**కోరుట్ల , అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఇల్లు లేని నిరుపేదలకు గూడును చూపించిన దళిత నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వెంకటస్వామి చిత్రపటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట స్వామి గూడు లేని నిరుపేదల కోసం వారి గూడు కోసం పోరాడి, గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు. కార్మిక, ప్రజాసమస్యల పరిష్కారం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, జీవితాంతం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఆయన ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తెచ్చారు. ఆయన ఏ పదవి చేపట్టిన ఏ పదవికైనా వన్నె తెచ్చారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వెంకటస్వామికి దక్కుతుందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ కాకా పిలుచుకునే వారని, ఆయనను ఎంతగానో గౌరవించే వారిని అన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బలిజ పద్మా , మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్, బద్ది సుజాత మురళి ,సంఘ రాష్ట్ర నాయకులు , ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ , పసుల రాంప్రసాద్, సిరికొండ (పోతారం) రాములు, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, గురుమంతుల నారాయణ, మారంపల్లి నరసయ్య, బలిజ శివ ప్రసాద్, పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాణక్య డిగ్రీ కళాశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ పాటలతో అలరించిన విద్యార్థినీలు



**జమ్మికుంట, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ మహిళలకు అతి ఇష్టమైన పండుగ బతుకమ్మ అని, బతుకమ్మను తీరు తీరు పువ్వులతో అలంకరించి, నైవేద్యం పెట్టి కొలుస్తారని అని అన్నారు.. ఆడపడుచులు తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు వండి బతుకమ్మకు సమర్పించి, వివిధ రకాల బతుకమ్మ పాటలతో కొలుస్తారని తెలిపారు.. కళాశాలలో ప్రతి పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ ,సతీష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభను చాటిన చిట్టాపూర్ యువత

**డీఎస్సీలో ఇద్దరు ఉపాధ్యాయులు అవ్వడం గర్వకారణం**

**ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని**

**ముగ్గురుని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు**



**మల్లాపూర్, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నాగరాజు,నరేందర్ లు ప్రతిభను చాటడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఎస్‌జిటి జిల్లా ప్రథమ స్థాయి లో నిలిచిన నాగరాజుకి, అలాగే స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా ద్వితీయ స్థాయిలో నిలిచిన నరేందర్ కి, ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన బద్దం రశ్మిత కి చిట్టాపూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పల్లెల్లో నుండే ఆణిముత్యాలు బయటకు వస్తారని, నేటి యువ తరానికి వీరు స్ఫూర్తి ప్రదాతగా ఉంటారని, వీరి కృషి పట్టుదలే వారి విజయానికి నాందిగా వారి తల్లిదండ్రుల కలలు నెరవేర్చి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చరాని, చిట్టాపూర్ గ్రామానికి ఇదొక నూతన అధ్యయనం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, ఫాక్స్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయికుమార్, నర్సారెడ్డి కొత్తపల్లి రాజేందర్, రాజారెడ్డి, విష్ణువర్ధన్, లింగారెడ్డి, శేఖర్, అంజిరాజ్, ప్రణయ్, రంజిత్, ఇత్తడి రాజు, భీమారం రవి, హనుమాన్లు, అంజిరెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు



**జమ్మికుంట, అక్టోబర్5, ప్రజా జ్యోతి**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు జమ్మికుంట మండల పరిధిలో గల వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కంటి పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాలలో నిర్వహించామని డాక్టర్ సంధ్యారాణి తెలిపినారు. ప్రతి నిత్యం గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తున్న క్రమంలో కార్మికుల కంటిలోకి దుమ్ము దులి పడి కంటి సమస్యలు ఏర్పడుతున్న క్రమంలో వారికి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాటరాక్ట్, కంటి పొరల సమస్యలు ఉన్న వాళ్లకు ఆపరేషన్ కి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, పారామెడికల్ ఆప్తాల్ మిక్ ఆఫీసర్ జెలెందర్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ కార్యదర్శి రాము రాజశ్రీధర్ ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, మణి, మల్లేశ్వరి ఆశాకార్యకర్తలు, వివిధ గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు..

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



**రామగిరి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం స్థానిక రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ పోటీలను నిర్వహించాగా రామగుండం-3 ఏరియా డిస్పెన్సరి మెడికల్ సూపర్ఇండెంట్ డాక్టర్.కళ్యాణ్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ మరమ్మతుకు కృషిచేసిన అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**సుల్తానాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**



ప్రభుత్వ కళాశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి త్రాగునీరు అందించిన పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకుల తాగునీటి సమస్య గురించి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందిస్తూ వెంటనే వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి శనివారం ప్రారంభించి, త్రాగునీరు అందించారు వ్యయ ప్రయాసాలకు ఓర్చి విద్యార్థులకు జీవాధారమైన చక్కటి నీటిని సమకూర్చి విద్యార్థుల పట్ల అవ్యాజమైన ప్రేమను కనబరిచిన ఆదర్శ అధికారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామచంద్రారెడ్డి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పెద్ది పార్థును అడిషనల్ కలెక్టర్ అభినందించారు. అనంతరం బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించి ఆటపాటలు, కోలాటాలులతో ఆడి ఆడబిడ్డలకు సంతోషాన్ని, ఉత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత కోసం స్వచ్ఛందంగా
# కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి



**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

**చొప్పదండిలో పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల లో విస్తృతంగా పర్యటించారు**


కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి

చదువుకున్న ప్రతి – ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, యువతకు పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శనివారం చొప్పదండి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.. పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు..తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానన్నారు..అంతకు ముందు చొప్పదండిలోని పలు భవాని మాతఆలయాలు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువత నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు

**గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం**

**మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు**




జమ్మికుంట, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీ వెంకటస్వామి (కాకా) చేసిన సేవలు మరువ లేనివని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఏం డి అయాజ్ అన్నారు. శనివారం వెంకట స్వామి 95వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి వారు ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా ప్రాతి నిధ్యం వహించిన వెంకటస్వామి దళిత బడుగు బలహీన అనుగారి న వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**అన్నదానం చేసిన గుర్రాల లావణ్య మల్లేశం**



సుల్తానాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం లావణ్య కోరారు. శనివారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పూసాల శివాజీ నగర్ లో దుర్గామాతవిగ్రహాన్ని గుర్రాల మల్లేశం లావణ్య దంపతు ఏర్పాటు చేశారు. మూడవ రోజు అయిన అన్న పూర్ణాదేవి అవతారంలో భాగంగా గుర్రాల మల్లేశం లావణ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల లావణ్య మల్లేశం మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు ప్రతి ఒక్కరు భాగస్వామ్య అమ్మవారి కి పాత్రులు కాగలరని గుర్రాల మల్లేశం లావణ్య సూచించారు. ఈ కార్యక్రమంలో కంకణాల సతీష్ పోచవేని రవి భూత గడ్డ కనకయ్య చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు కంకణాల శ్రీకాంత్ ఉస్థేం వినయ్ విజయ్ రాజకుమార్ హరీష్ కనకయ్య తో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేదలకు బాద నరేష్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

ముస్తాబాద్, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు వారి వంతు సహాయంగా మండలంలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం తెలిసిందే.ఈ క్రమంలో భాగంగా చీకోడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు మరియు ఇటీవలే మరణించిన అమృతోజు రఘు మంజుల పిల్లలకు నూతన వస్త్రాలను పంపించగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు మరియు అమృతోజు రఘు మంజుల పిల్లలకు నూతన వస్త్రాలను అందించారు.చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు చీకోడు గ్రామం తరపున బాద నరేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాగి బిక్షపతి యాదవ్,పోగుల ఎల్లారెడ్డి,ఆస రంజిత్,కాంపెల్లి లహరి,పిట్ల పద్మ,ఆరెపల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





మల్లాపూర్, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలకు ఈనెల 06నుండి 13 వరకు సెలవు దినాలు ప్రకటించినందున శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు ఇచ్చిన ఉపన్యాసాలు అలాగే విద్యార్థినిల నృత్యాలు అలరించాయి.తిరిగి కళాశాల ఈనెల 14న పునః ప్రారంభం కావున ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు కళాశాలకు రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎ.శ్రీనివాస్, నంచర్ల రాజేష్, రాజేందర్, సంతోష్, రజిత, రజని, రాజశ్రీ, నరేష్, పి.శ్రీనివాస్, అరవింద్, రాజాం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో రోజు బుధవారంపేటలో పర్యటించిన ఎన్ఎల్ఏం టీం



రామగిరి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి

గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి తెలుసుకునే జాతీయ స్థాయి పర్యవేక్షణ (ఎన్ఎల్ఏం) బృందం మండలంలో రెండో రోజు బుధవారం పేట గ్రామంలో పర్యటించింది. ముందుగా గ్రామ పంచాయితీకి ఉదయ్యాన్నే చేరుకున్న ఎన్ఎల్ఏం టీం సభ్యులు పంచాయితీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో చెప్పట్టిన అభివృద్ధి కార్యకమలపై ఈజీఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకొని పరిశీలించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వాకాబు చేశారు. మండలంలో ఎన్ఎల్ఏం టీం రెండు రోజుల పర్యటన శనివారంతో ముగిసిందని, పెద్దపల్లి మండలంలోని నిట్టూరు గ్రామా సందర్శనకు వెళ్ళినట్లు ఎంపీడీఓ శైలజా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎల్ఎం టీం అధికారి బాల మురళి, సునీల్, జిల్లా ఉపాధి పథకం ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో శైలజా రాణి, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, ఎస్పీఎం రాఘవులు, ఏసీ లక్ష్మన్, ఎపిఎం స్వరూప రాణి, టీఏలు సుప్రియ ,అఖిల పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక బిజెపి సభ్యత్వాలు చేసిన దొడ్డే వేణుగోపాల్ ని అభినందించిన కరీంనగర్ ఎంపీ

**జమ్మికుంట, అక్టోబర్5, ప్రజాజ్యోతి**



భారతీయ జనతా పార్టీఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార క్రమ ంలో అత్యధిక సభ్యత్వాలు అందించిన జమ్మికుంట కు చెందిన భారతీయ జనతా యువ మోర్చానాయకులుదొడ్డేవేణుగోపాల్ ని కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందించారు.. కరీంనగర్ పట్టణంలో జమ్మికుంట బిజెపి నాయకుల, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు.. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు కృష్ణ కాలనీలోనీ 169,180 బూత్ స్థాయిలో 370 మంది తో సభ్యత్వనమోదు చేశానని,భవిష్యత్ లో రానున్నమున్సిపల్ ఎన్నికల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని వేణుగోపాల్ తెలిపారు..దొడ్డే వేణుగోపాల్ తెలిపారు..ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , కరీంనగర్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నిర్మల రెడ్డి, జమ్మికుంట పట్టణ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బింగిని కరుణాకర్ అభినందించారు.... ఈ కార్యక్రమంలో గండికోట సమ్మయ్య, గట్టు రాకేష్, పేరు మండ్ల చిరంజీవి, బొమ్మిదేని ప్రవీణ్ పాల్గొన్నారు..

# శ్రీ చైతన్యలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కోరుట్ల , అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో శనివారం బతుకమ్మ సంబరాలను అధ్యాపకులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతికి అపూరూపమైన..బతుకమ్మ పాటలు పాడుతూ గౌరీ మాత అందానికి శాశ్వత మైన వైభవానికి ప్రతీకగా బతుకమ్మ ను రూపొందించి విశేషాలను ఎంచుకొని బతుకమ్మ ల చుట్టూ అడి పాడడంతో వాతావరణం ఉల్లాసంగా మారింది.పువ్వుల రంగుల వేడుకలు ఈ పండుగలో అంతర్భాగం కాబట్టి విద్యార్థినులు కూడా సంప్రదాయ వస్త్రాలు ధరించి బంగారు ఆభరణాల తో అలంకరించు కున్నారు.. ఇట్టి కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత మరియు మహిళా అధ్యాపకులు అనురాధ, రమ్య, జ్యోతి, శాలిని, అరుణ, విద్యార్థినులు మహిళలు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి "కాకా"

## ఆర్జీ-3, ఏపీఏ జీఏంలు నరేంద్ర సుధాకర రావు, కొప్పుల వెంకటేశ్వర్లు

**రామగిరి, అక్టోబర్ 5, ప్రజాజ్యోతి**



"కాకా" వెంకటస్వామీ కార్మిక పక్షపాతి అనీ ఆర్జీ-3, ఏపీఏ జీఏంలు నరేంద్ర సుధాకర్ రావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక జీఏం కార్యాలయ ఆవరణలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అథితులుగా హాజరై "కాకా" చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 05 అక్టోబర్ 1929నాడు జన్మించిన గడ్డం వెంకటస్వామి భారత పార్లమెంటు సభ్యుడుగా, నిరు పేదల పెన్నిదిగా, కేంద్రకార్మిక శాఖ మంత్రిగా,అందరూ అభిమానంగా కాకా గా పిలుచుకునే వారనీ, పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఎంతో ఉందని,సింగరేణి ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించడం, సింగరేణి సంస్థ బి.ఎఫ్.ఆర్ కు వెళ్లినప్పుడు వారు ఎంతగానో కృషిచేశారని,గొప్పభావాలుకలిగిన రాజకీయ వేత్త, కోల్ బెల్ట్ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉన్న నాయకుడని అన్నారు. ఆ గొప్ప నాయకుడి జీవితాన్ని మనమందరం స్ఫూర్తిగా తీసుకొని సంస్థ అభివృద్ధితో పాటు, తెలంగాణ రాష్ట్ర పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘాల నాయకులు కోట రవీందర్ రెడ్డి, సంతోష్, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి,బి.సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజా రెడ్డి,రాజేంద్రకుమార్,పి.డి.సుధాకర్, కె.ఐలయ్య,బి.వి.సత్యనారాయణ,షబిరుద్దీన్ విభాగాధిపతులు,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజపల్లిలో యువకుడు మృతి..





## కుటుంబ సభ్యులే చంపేశారా ?

**హుజురాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**

హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన నోముల రాజు (30 ) శనివారం తెల్లవారుజామున హత్యకు గురయ్యాడు. ఉదయం తల్లిదండ్రులైన నోముల చంద్రయ్య, ఎల్లమ్మలు ఇంటి ముందుకు వచ్చి మా కుమారుడు లేవ డం లేదని చుట్టుపక్కల వారికి తెలిపారు. వారు ఇంట్లోకి వెళ్లి చూడగా మంచం పై రాజు శవమై ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి.. నోముల రాజు హత్యకు గురైనట్లు గుర్తించారు. మంచం పై విగతజీవిగా ఉండగా.. అతని నుదిటిపై ఆయుధంతో కొట్టిన గాయాలు ఉన్నాయి. మంచం చుట్టూ రక్తం మరకలు ఉన్నాయి. గొడ్డలితో గాయపరిచి చంపి ఉంటారని అనుమానించారు. తల్లిదండ్రులు, పోలీసులు మృతుని సోదరుడు అంజిలను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు.మృతుడు నోముల రాజు గత కొంత కాలంగా మద్యం సేవిస్తూ తల్లిదండ్రులతో గొడవ పడుతుండేవాడని తెలిసింది. సోదరుడు హైదరాబాదులో అంజి కారు నడుపుతూ జీవిస్తున్నాడని గత నాలుగు రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నాడని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ



# మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి

**హుజూరాబాద్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి**



ఒకటో స్వాతంత్ర్యసమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళా విభాగం నాయకురాల్లు మహానాయకుడికి నివాళులు అర్పించారు.తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుడిగా,సింగరేణి బాంధవుడిగా,కార్మికపక్షపాతిగా వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సొల్లు బాబు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేశ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల తిరుపతి, కొలిపాక శంకర్, ఏర్ర రవీందర్, సందమల్ల బాబు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జంగ అనిల్, యండి ఇమ్రాన్, ప్రతాప నాగరాజు, గంట కిరణ్ రెడ్డి, సొల్లు సునిత, నర్సింగ్, ముక్కు రవితేజ, యండి రియాజ్, గొస్కుల మధు, రాజు కుమార్, ఇల్లందుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**జమ్మికుంట, అక్టోబర్5, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ నివాసం నుండి పట్టణంలోని శివాలయం బొమ్మల గుడి వద్దకు మహిళలు కోలాటం ఆడుతూ బతుకమ్మలను తీసుకెళ్లి వైభవంగా బతకమ్మ సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ పూలనే దేవతగా పూజిస్తూ బతుకమ్మ పేర్చుకునేందుకు సిబ్బిలు, తంగేడు పూలు, గునుగు, తామర, చామంతి, బంతి, సీత జడలు పూలు సేకరించి బతకమ్మను పేర్చి రోజు ఒక్క నైవేద్యంతో బతుకమ్మని కొలుస్తామని అన్నారు.. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని ఈ తొమ్మిది రోజులు ఆడపడుచులకు అత్యంత పెద్ద పండుగని అన్నారు.. శనివారం నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ అని నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు..

